ఘాన్సీమియాగూడలో చిరుత కలకలం..!

ఘాన్సీమియాగూడలో కుక్కపై దాడి చేసిన స్థలంలో జంతువుల కాళ్ల గుర్తులను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

శంషాబాద్ రూరల్, జూన్ 23: శంషాబాద్ మండలం ఘాన్సీమియాగూడ గ్రామంలో ఓ కుక్కపై జంతువు దాడి చేసి చంపేసింది. ఈ ఘటన ఆదివారం వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఘాన్సీమియాగూడ గ్రామానికి చెందిన నర్సింహ తన వ్యవసాయ పొలం వద్ద కాపలాగా ఉండేందుకు కుక్కను పెంచుతున్నాడు. శనివారం రాత్రి కుక్కపై ఓ జంతువు దాడి చేసి చంపేసింది. ఆదివారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన నర్సింహ చనిపోయి ఉన్న కుక్కను చూసి గ్రామస్తులకు సమాచారమిచ్చాడు. చిరుత దాడి చేసి చంపినట్లుగా గ్రామస్తులు అనుమానిస్తూ అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఆదివారం సాయంత్రం ఘటనా స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు కుక్కపై దాడి జరిగిన ప్రదేశంలో ఉన్న జంతువు కాళ్ల గుర్తులను పరిశీలించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు సూచించారు.

సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు తగ్గేనా..!

సిటీ పోలీసింగ్ గాడిలో పడేనా..

నగరంలో పెరుగుతున్న నేరాలు..

క్రైమ్ కట్టడికి స్వయంగా రంగంలోకి దిగిన సీపీ

నగరంలో విస్తృతంగా తనిఖీలు

సిటీబ్యూరో, జూన్ 23(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో అధ్వాన్నంగా మారుతున్న శాంతి భద్రతలను చక్కబెట్టేందుకు అర్ధరాత్రి నగర పోలీస్ బాస్‌తో పాటు సిబ్బంది రోడ్లపైకి వస్తున్నారు. భయం నీడలోకి వెళ్తున్న నగర ప్రజలకు భరోసా కల్పించేందుకు సీపీ చర్యలు చేపట్టి తనిఖీలు ముమ్మరం చేశారు. అయితే పెరుగుతున్న నేరాలు.. ప్రస్తుతం చేపట్టిన తనిఖీలతో సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు, హత్యలు, దొంగతనాలు, దోపిడీలు ఆగుతాయా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో విజిబుల్ పోలీస్‌తో నేరాలను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. శుక్ర, శనివారాలలో రాత్రి వేళల్లో పోలీసు సిబ్బంది, అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించారు.

బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సాఫీగా శాంతి భద్రతలున్నాయి. నిరంతరం పెట్రోలింగ్ వాహనాలు రోడ్లపై తిరిగాయి. డయల్ 100కు ఫోన్ చేస్తే 5 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాలను పూర్తిస్థాయిలో కట్టడి చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసింగ్ నిర్వహించారు. కాని, గత డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ శాంతి భద్రతల విషయంపై అంతగా దృష్టి పెట్టకపోవడంతో పరిస్థితులు చేయి దాటి పోతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించి.. వెంటనే చర్యలకు ఉపక్రమించాల్సిన పోలీసు యంత్రాంగం నిద్రావస్తకు చేరుకోవడంతో నేరాలు పెరిగాయి. అర్ధరాత్రి రోడ్లపై ఒంటరిగా నడవలేని దుస్థితికి చేరుకుంది.

పరిస్థితి తెలిసినా పట్టించుకోలేదు..

రెండు నెలల కిందటే సెల్‌ఫోన్ స్నాచింగ్ ముఠాలు హైదరాబాద్‌లో తిరుగుతున్నాయని, దోచుకున్న సెల్‌ఫోన్లను విదేశాలకు తరలించి విక్రయిస్తున్నారనే విషయాన్ని గుర్తించి.. ఆయా ముఠాలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ సమయం లోనే.. అర్ధరాత్రి ఒంటరిగా వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు కూడా చేశారు. అప్పుడే పోలీస్ యంత్రాంగాన్ని నిద్రావస్థలో నుంచి మేల్కొలిపి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ప్రజలంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు బిజీగా ఉన్నారనే కారణం చూపుతూ భద్రత విషయాన్ని పట్టించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. కింది స్థాయిలో అధికారులు పని చేయడం లేదంటూ ఎన్నో ఘటనలు ఎత్తిచూపిస్తున్నా.. ఉన్నతాధికారుల్లో చలనం లేకుండా పోయింది. నగరంలో అర్ధరాత్రి రౌడీషీటర్ల గొడవలు, వరుస హత్యలు, మొబైల్ స్నాచింగ్ ముఠాలు, గ్యాంగ్ వార్‌లు జరుగుతుండటంతో నగరం ఉలిక్కిపడింది.

స్వయంగా రంగంలోకి..

శాంతి భద్రతలను చక్కబెట్టి, నిద్రావస్తలో ఉన్న సిబ్బందిని మేల్కొలిపేందుకు స్వయంగా నగర పోలీస్ కమిషనర్ రంగంలోకి దిగారు. సెల్‌ఫోన్ స్నాచర్ల కోసం యాంటీ డెకాయి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి రౌడీషీటర్ల కౌన్సెలింగ్, రోడ్లపై ఉండే పోకిరీల ఆటపట్టించే కార్యక్రమాలు నిర్వహించి నేరస్తుల్లో భయాన్ని పుట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చర్యలతో నేర ముఠాలు హైదరాబాద్ నుంచి పారిపోతాయా..! స్నాచింగ్‌లు, దొంగతనాలు, దోపిడీలు తగ్గుతాయా..! వేచి చూడాలని ప్రజలంటున్నారు.

స్నాచింగ్‌లకు పాల్పడుతున్న.. లేడీస్ హెయిర్ డ్రెస్సర్ అరెస్ట్

సిటీబ్యూరో, జూన్ 23 (నమస్తే తెలంగాణ): ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లే వృద్ధ మహిళలను టార్గెట్ చేసుకొని.. చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుడిని సౌత్ ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మిపెరుమాళ్ కథనం ప్రకారం.. నిజామాబాద్, ఆర్మూర్‌కు చెందిన గటాడి సాయికుమార్ సరూర్‌నగర్‌లో ఉంటూ.. లేడీస్ హెయిర్ డ్రెస్సర్‌గా పని చేస్తున్నాడు. దీంతో పాటు అప్పుడప్పుడు ర్యాపిడో రైడర్‌గా కూడా పనిచేస్తున్నాడు. వచ్చే సంపాదన సరిపోకపోవడంతో స్నాచింగ్‌ల బాట పట్టాడు. ఈ నెల 18న రాత్రి 9 గంటల సమయంలో మలక్‌పేట ముంతాజ్ కాలేజీ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఒక మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని పరారయ్యాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడితో పాటు బంగారాన్ని కొనుగోలు చేసిన ఆర్మూర్‌కు చెందిన బాలాజీ జ్యువెలర్స్ యజమాని శ్రీరామ్ శ్రీనివాస్‌ను కూడా అరెస్ట్ చేసి రూ.3.5లక్షల విలువైన 40 గ్రాముల బంగారం, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 23 (నమస్తే తెలంగాణ)/ఎల్బీనగర్: రాజస్థాన్ నుంచి నగరానికి డ్రగ్స్ తెచ్చి విక్రయిస్తున్న ఒక డ్రైవర్‌ను ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. అఫ్జల్‌గంజ్‌లో నివాసముండే రాజస్థాన్‌కు చెందిన విర్మారామ్‌కు రాజస్థాన్‌లో హెరాయిన్ విక్రయించే దినేశ్ కల్యాణ్‌తో పరిచయం ఏర్పడింది. అక్కడ హెరాయిన్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో విక్రయిస్తుండటంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు సమాచారం అందింది. చైతన్యపురి మెట్రోస్టేషన్ వద్ద కస్టమర్ల కోసం ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడి వద్ద 30 గ్రాముల హెరాయిన్ లభించింది. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి, డ్రగ్స్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు. మరో ఘటనలో సిద్దిపేటకు చెందిన జుర్రు ఆకాశ్, మెగిలి వెంకటేశ్ డ్రగ్స్‌కు అలవాటు పడి.. ఎండీఎంఏ డ్రగ్‌ను నేరేడ్‌మెట్ నివాసి శ్రీకాంత్ వద్ద నుంచి కొనుగోలు చేసి బయట విక్రయిస్తున్నారు. ఈ ముగ్గురిని ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 2 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

కారు ఢీ కొని వృద్ధురాలు మృతి

కుత్బుల్లాపూర్, జూన్ 23: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ప్రమాదం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ దూలపల్లికి చెందిన నానీబాయి (60) శనివారం మధ్యాహ్నం సొంత పనులపై బయటకు వెళ్లి, దూలపల్లి చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా బహదూర్‌పల్లి వైపు నుంచి కొంపల్లివైపు వేగంగా దూసుకొచ్చిన కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో నానీబాయి తీవ్రంగా గాయపడగా.. కారు డ్రైవర్ ఆమెను వెంటనే చికిత్స కోసం స్థానికంగా ఉన్న ఓ వైద్యశాలకు తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెలూన్‌లో అగ్ని ప్రమాదం

కుత్బుల్లాపూర్, జూన్ 23: విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఓ సెలూన్ షాప్ దగ్ధమైంది. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుచిత్రలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సుచిత్ర చౌరస్తాలోని ఉప్పలాస్ సెలూన్ షాప్‌లో ఆదివారం ఉదయం కరెంట్ సరఫరాలో చోటు చేసుకున్న హెచ్చు తగ్గుల కారణంగా ఏసీలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో పొగ, మంటలు వచ్చి ఏసీతో పాటు షాపులోని సామగ్రి కాలిపోయింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల ఆస్తినష్టం జరిగినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రమాదంతో దట్టమైన పొగలు రావడంతో సెలూన్ నిర్వహిస్తున్న పైఅంతస్తులోని శ్రీరాంఫైనాన్స్‌లో పని చేసే ముగ్గురు ఉద్యోగులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 385 మంది పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 23(నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిని కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సైబరాబాద్ పోలీసులు ఈ నెల 22వ తేదీ రాత్రి ఒక్క రోజే 385 మందిని పట్టుకున్నారు. ఇందులో 292 మంది ద్విచక్ర వాహనదారులు, 11 మంది మూడు చక్రాల వాహనదారులు, 80 మంది నాలుగు చక్రాల వాహనదారులు, ఇద్దరు భారీ వాహనాల డ్రైవర్లు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో 182 మంది వాహనదారులు ఐటీ కారిడార్‌లోనే పట్టుబడ్డట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తున్న 144 మందిని పట్టుకున్న పోలీసులు.. వారిలో 22మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

మేడ్చల్, జూన్ 23 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 17వ తేదీ రాత్రి 44వ నంబర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి (60) నడుచుకుంటూ వెళ్తుండగా.. ఎల్లంపేట గ్రామ సమీపంలోని తాజా హోటల్ వద్ద ఆటో ఢీ కొట్టింది. ఈ ఘటనలో సదరు వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కు సమాచారమిచ్చి.. చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అతడు శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియరాలేదని, ఎవరికైనా వివరాలు తెలిస్తే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ నంబర్లు 9490617225, 8712663281, 9490617160కు సమాచారమివ్వాలని ఎస్సై మురళీధర్ కోరారు.

అంత్యక్రియల్లో గొడవ.. కేసు నమోదు

అడ్డగుట్ట, జూన్ 23 : అంత్యక్రియల నిమిత్తం స్నేహితుడి పార్థివదేహాన్ని తీసుకెళ్తున్న క్రమంలో మాటామాటా పెరిగి రెండు గ్రూపుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ జరిగింది. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అడ్డగుట్ట శాస్త్రినగర్‌కు చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం పార్థివ దేహాన్ని అంత్యక్రియల నిమిత్తం మారేడుపల్లిలోని శ్మశాన వాటికకు పలువురు తీసుకెళ్తున్నారు. అడ్డగుట్ట చంద్రయ్య హోటల్ వద్ద వైన్ షాపు ముందు నుంచి వెళ్తుండగా.. అప్పుడే వైన్‌షాపులో మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులు బయటికి వచ్చి.. అంత్యక్రియల్లో పాల్గొన్న ఓ వ్యక్తిని పిలిచి ఎలా చనిపోయాడని అడిగాడు. అతడు సరైన సమాధానం చెప్పకపోవడంతో మద్యం మత్తులో ఉన్న బలరాం.. అతడి స్నేహితుడు కలిసి సదరు వ్యక్తితో గొడవకు దిగారు. అప్పటికప్పుడు అంబేద్కర్ నగర్ నుంచి సుమారు పదిహేను మంది వచ్చి.. శాస్త్రినగర్‌వాసులపై దాడికి దిగారు. వైన్‌షాపు పక్కనే ఉన్న కర్రలు, రాళ్లతో దాడి చేశారు. దీంతో ఒక వ్యక్తికి కర్ర తగిలి స్పృహ కోల్పోయాడు. దీంతో అందరూ అక్కడి నుంచి పారిపోయారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దాడి చేసిన బలరాంను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గొడవలో పాల్గొన్న మరికొంత మంది అంబేద్కర్‌నగర్‌వాసుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

రౌడీషీటర్ జంగ్లీ యూసుఫ్‌పై కేసు

మెహిదీపట్నం, జూన్ 23 : యూట్యూబ్ విలేకరిని బెదిరించిన ఘటనలో హబీబ్‌నగర్ పోలీసులు ఆదివారం రౌడీషీటర్‌పై కేసు నమోదు చేశారు. దక్షిణ, పశ్చిమ మండలం అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ కథనం ప్రకారం.. హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లేపల్లి జాఫర్‌షా గ్రౌండ్ సమీపంలో నివసించే పేరు మోసిన రౌడీషీటర్ జంగ్లీ యూసుఫ్ ఇంటికి ఆదివారం తెల్లవారుజామున విచారణ కోసం పోలీసులు వెళ్లారు. అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు కలిసి యూసుఫ్‌తో మాట్లాడుతుండగా.. జెడ్9 టీవీ ఉర్దూ యూట్యూబ్ రిపోర్టర్ మహ్మద్ జియాఉద్దీన్ రికార్డింగ్ చేస్తున్నాడు. ఇది గమనించిన జంగ్లీ యూసుఫ్ కోపంతో జియాఉద్దీన్ మందలించి.. వీడియో రికార్డింగ్ చేయవద్దని హెచ్చరించాడు. అంతేకాకుండా.. నీ అంతుచూస్తానంటూ బెదిరించాడు. పోలీసుల ఎదుటే తనను బెదిరించడంతో భయాందోళనకు గురైన జియాఉద్దీన్ హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో జంగ్లీ యూసుఫ్‌పై ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నగరంలో వరుస హత్యలు జరుగుతున్న నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉన్నదని, ఈ విషయంపై తాను నగర సీపీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు జియా ఉద్దీన్ తెలిపారు.

ప్రైవేట్ బస్సు బోల్తా..

ఒకరి మృతి..
మరొకరి పరిస్థితి విషమం..
పలువురికి తీవ్రగాయాలు..

మణికొండ, జూన్ 23: నార్సింగి ఔటర్ రింగ్ రోడ్‌పై ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్ బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి చెన్నై బయలు దేరిన బస్సు ఒక్కసారిగా ప్రమాదానికి గురైంది. బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను క్రేన్ సాయంతో రక్షించి క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు, బాధితుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నా సామర్థ్యం చూడు..

అసహజ శృంగారం చేస్తూ వేధిస్తున్న సాఫ్ట్‌వేర్

ఫిర్యాదు చేయడంతో నగ్న వీడియోలు పోస్ట్ చేస్తానంటూ బెదిరింపులు

మరోసారి మధురానగర్ పోలీసులను ఆశ్రయించిన బాధిత మహిళ

వెంగళరావునగర్, జూన్ 23: అతడో అసహజ శృంగార ఉన్మాది. అతడి ప్రవర్తనకు విసిగిపోయి ఇప్పటికే ఇద్దరు భార్యలు విడాకులిచ్చారు. షాదీ డాట్ కాం..లో పరిచయమైన ఓ మహిళనూ వివాహమాడి అసహజ శృంగారానికి ఒత్తిడి చేస్తున్నాడు. ఇప్పుడు ఆమె కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్‌కు చెందిన రాజేశ్ వేముల (39)సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. అసహజ శృంగారాన్ని కోరుకుంటాడు. మహిళలే కాకుండా పురుషులతోనూ లింగ భేదం లేకుండా తన కోర్కెలు తీర్చుకుంటాడు. రాజేశ్ వికృత చేష్టలకు విసిగిపోయిన ఇద్దరు భార్యలు విడాకులిచ్చి.. అతడి ప్రవర్తనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని దాచి పెట్టి.. షాదీ డాట్ కం.. లో పరిచయమైన యూసుఫ్‌గూడకు చెందిన యువతిని మూడో పెండ్లి చేసుకున్నాడు. తనకు ఇది రెండో వివాహమేనంటూ బాధిత యువతికి అబద్ధాలు చెప్పి మోసగించాడు. చాలామంది మహిళలతో అతడు చేసిన శృంగార వీడియోలను ఆన్‌లైన్ పోర్న్ యాప్‌లలో పోస్ట్ చేసి.. ఇది తన సామర్థ్యమంటూ పోస్టులు పెట్టాడు. మూడో భార్యను కూడా ఒత్తిడి చేసి అసహజ శృంగారానికి పాల్పడ్డాడు. వరకట్న వేధింపులతో పాటు శారీరకంగా, మానసికంగా మూడో భార్యను కూడా హింసకు గురి చేశాడు. భర్త రాజేశ్ వేముల వేధింపులు తాళలేక.. ఆ యువతి వెస్ట్ జోన్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అతడిపై కేసు నమోదైంది. దీంతో ఆమెపై కక్షగట్టాడు. కేసును వాపసు తీసుకోవాలని.. లేకుంటే నీతో ఉన్న శృంగార వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియోల పోస్ట్ చేస్తానంటూ బెదిరింపులకు గురి చేశాడు. 'మా కుటుంబానికి రాజకీయ పలుకుబడి ఉన్నది.. నన్నేం చేయలేవు' అంటూ భార్యపై రెచ్చిపోయాడు. దీంతో బాధితురాలు శనివారం మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉదయం 6.30 గంటలకే.. మద్యం విక్రయాలు

టాస్క్‌ఫోర్స్ దాడులు.. కేసులు నమోదు

సిటీబ్యూరో, జూన్ 23(నమస్తే తెలంగాణ):తెల్లవార్లు తెరిచి ఉండే బార్లు, బెల్ట్‌షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించే బెల్ట్‌షాప్‌లు, బార్ దుకాణాలకు సంబంధించిన సమాచారం రావడంతో దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ తెలిపారు. బంజారాహిల్స్, బోరబండ, చిలకలగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ దాడులు నిర్వహించామన్నారు. ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బ్లూ హెవెన్స్ పేరుతో ఉన్న బార్ ఉదయం 6.30 గంటలకు కూడా తెరిచి ఉంచి మద్యం విక్రయిస్తున్నారని, ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉల్లంఘించడంతో నిందితులపై కేసులు నమోదు చేశామన్నారు. బంజారాహిల్స్, బోరబండ, ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేశామని, బంజారాహిల్స్ రోడ్డు నం.2, ఇందిరానగర్‌కు చెందిన చిట్లూరి శ్రీనివాస్, వి.నర్సింహ, రామంతాపూర్‌కు చెందిన బార్ అండ్ రెస్టారెంట్‌లో పని చేసే ఎం.మల్లేశంను అరెస్టు చేసి, రూ. 1.06 లక్షల విలువైన 48 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం దుకాణాలు, బార్లు మూసివేసిన తరువాత అక్రమంగా నిర్వహించే బెల్ట్‌షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని డీసీపీ వెల్లడించారు.

చెరువులోకి దూకిన మహిళ

కాపాడిన యూ ట్యూబర్

చెరువులో మునిగిపోతున్న పద్మను తాడు సహాయంతో రక్షించే ప్రయత్నం చేస్తున్న శివకుమార్

దుండిగల్, జూన్ 23: కుటుంబ కలహాలతో ఓ మహిళ చెరువులోకి దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను గమనించిన యూట్యూబ్ రిపోర్టర్ రక్షించాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కామారెడ్డికి చెందిన తన్నీరు శ్రీనివాస్, పద్మ(39) దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి సూరారం కాలనీలోని ముత్యాల బస్తీలో ఉంటున్నారు. దంపతులిద్దరూ కూలీ పనులు చేసుకుంటూ ఉపాధిని పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ మధ్య కాలంలో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి కూడా గొడవపడ్డారు. ఆదివారం తెల్లవారు జామున వీరిద్దరి మధ్య మరోసారి గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఉదయం 7 గంటల సమయంలో సూరారం కట్టమైసమ్మ ఆలయం ముందు ఉన్న లింగం చెరువు వద్దకు చేరుకుని నీటిలోకి దూకింది. అక్కడ ఉన్న వారిలో ఏ ఒక్కరు కూడా ఆమెను రక్షించే ప్రయత్నం చేయలేదు. అదే సమయంలో న్యూస్ కవరేజీ కోసం వెళ్తున్న ఐ34 న్యూస్ యూట్యూబ్ చానల్ రిపోర్టర్ పల్నాటి శివకుమార్ ధైర్యం చేసి తాడు సహాయంతో చెరువులోకి దిగి పద్మను రక్షించాడు. ఈ లోగా పోలీసులు కూడా అక్కడికి చేరుకుని ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వెళ్లి, కుటుంబసభ్యులకు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించారు. రిపోర్టర్ శివకుమార్‌ను పలువురు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

WATER PROOFING
★ సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

PACKERS & MOVERS
★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE
★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

GRE/IELTS - హోం ట్యూషన్స్
★ అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు వారి ఇంటి వద్దనే SAT/GRE/IELTS కోచింగ్ – 30 సం॥ల అనుభవం కలిగిన ట్రైనర్‌చే ఇంగ్లీష్ & మ్యాథ్స్ చెప్పబడును. Abroad Avenues. Ph: 7337553535. NT-333702

CHITS
★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

PLOT FOR SALE
★ బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాం సైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247
★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396
★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809
★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

PLOT FOR SALE
★ గజం: 2500/–కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE
★ కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

HOUSE FOR SALE
★ Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849
★ వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

WANTED
★ Wanted Executives for Command Control Centre in our Balanagar Unit. Graduate Male Candidates with or without Experience with Good Computer Skills are Required. Interested Candidates please Call: 9949252870 / 9059971185. NT-24
★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520
★ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707
★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME
★ I, DASPATRI NAVYA, D/o DASPATRI SRISHAILAM (Before Marriage) H.No: 2-6-267, Jaipuri Colony, Nagole, Medchal -Malkajgiri District -500068, After Marriage it Changed to NAMANI NAVYA, W/o. NAMANI HARSHA VARDHAN and Now I Want to Continue as DASPATRI NAVYA, D/o. DASPATRI SRISHAILAM as Per My SSC Certificates. NT-326006
★ I, Maloth Shirisha W/o. Vaditya Enna Nayak(late) Age 41 Years, Address: 14-8-358, Ambedkar Nagar, Jummerath Bazar, Asif Nagar, Hyderabad has changed my Name from Maloth Shirisha to Vaditya Shirisha. NT-334250

CHANGE OF NAME
★ I, JAYESH NAIDU, S/o Pallavi Nagalla, R/o F.No. 201, 3rd Floor, Rockview Residency, Banjarahills, Rd. No.5, Hyd-500034, TS. have Changed my name from YEDDI JAYESH NAIDU to JAYESH NAIDU for future purpose. NT-333819
★ I, Gulam Jahangir S/o. Late Gulam Mohammed, R/o. 1-8-520, Pattigadda, NBT Nagar, Begumpet have changed my name from Gulam Jhangir to Gulam Jahangir for all records purpose. (S/2425/C00379) NT-339523
★ I, Rachuri Naganna Dhobi, S/o. Late Rachuri Kstaiah Dhobi, R/o. H.No.1-37, Karivena Village, Bhoothpur Mandal, Mahabubnagar District, Telangana-509301, declare that i have changed my name from Naganna Dhobi to Rachuri Naganna Dhobi (DOB-16/07/1954) and both the names are belongs to same person. vide affidaviti Date 22-06-2024. NT-325919
★ I, Rachuri Anjalamma, W/o. Rchuri Naganna Dhobi, R/o. H.No. 1-37, Karivena Village, Bhoothpur mandal, Mahabubnagar District, Telangana-509301, declare that i have changed my name from Jananila Anjalamma to Rachuri Anjalamma (DOB-20/02/1959) and both the names are belongs to same person.vide affidavit date 22-06-2024. NT-325919
★ I, Rachuri Thirupathi, S/o. Rachuri Naganna Dhobi, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur Village, Gandipet Mandal, Ranga Reddy District, Telangana-500030, declare that i have changed my name from Thirupathi J to Rachuri Thirupathi (DOB-08.11.1988), and both the names are belongs to same person. vide affidavit date 18.06.2024. NT-325919

LOST
★ I, PARANDA RANGAMMA W/o LATE PARANDA YADAIAH R/o. H.No:- 5-2-59, Harijanwada, Sahabnagar, Vanastalipuram, Hayathnagar (M), Ranga Reddy- 500070, T.S. Have lost Original Sale Deed Documents in tha Name of Husband LATE PARANDA YADAIAH Bearing No:- 1920/2013, while traveling by My Son By Bike Lost original Sale Deed Documents on 09/06/2024. If anybody found call:- 8179820148 NT-326004
★ I, Darshanam Madhusuadan Rao S/o D. Jagannadham H-No 8-3-330 yellareddy Guda Ameerpet Hyde-73, T.S, I lost my Original Registered Sale Deed Document No. 646/2010 Dated On 9-04-2010, while Travelling from yellareddy guda to Balkumpet. If any body found pl. Cont: 9393385200 NT-333818

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205